
సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం । 7 । మే । 2023



సోమశిలలో నీటి నిల్వ

చేజర్ల(సోమశిల): సోమశిల జలాశయంలో శనివారానికి 49.485 టీఎంసీల నీరు నిల్వ ఉంది. పైతట్టు ప్రాంతాల నుంచి 180 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రాములు)	రూ.62,810
22 క్యారెట్ల ఆర్నమెంట్ (1 గ్రా)	రూ.5,641
3 శాతం జీఎస్టీతో	రూ.5,810
నవర (8 గ్రా)	రూ.46,480

గరిష్టం/కనిష్టం
35.6 /27.2

వాతావరణం

జిల్లాలో పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గాయి. శనివారం గాలిలో 65 శాతం తేమ ఉంది. ఆదివారం వర్షం కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

పదిలో జిల్లా స్థానం 9

- బాలికలే టాప్
- ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ ఫలితాలు
- 11 ప్రభుత్వ బడుల్లో నూరుశాతం ఫలితాలు
- మొత్తంగా ఉత్తీర్ణత 75.61 శాతం
- గతేడాది 66.56 శాతమే..

నెల్లూరు(టౌన్): పదో తరగతి పరీక్ష ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. ఉత్తీర్ణత శాతం 75.61గా నమోదు కాగా రాష్ట్రస్థాయిలో జిల్లాకు 9వ స్థానం వచ్చింది. గతేడాది 66.56 శాతంతో 8వ స్థానంలో నిలిచింది. ఉత్తీర్ణత శాతం గతం కంటే ఈసారి 9.05 శాతం పెరిగింది. పరీక్షలు గతనెల 3 నుంచి 18వ తేదీ వరకు జరిగాయి. జవాబు పత్రాలకు సంబంధించి గతనెల 19 నుంచి 26వ తేదీ వరకు మూల్యాంకనాన్ని నిర్వహించారు. ఫలితాల్లో ప్రభుత్వ యాజమాన్యాలకు చెందిన విద్యార్థులు సత్తాచాటారు. ప్రైవేటు విద్యార్థులతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పది ఫలితాల్లో పోటీ పడ్డారు. ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో నెల్లూరు కేఎన్నార్ మున్సిపల్ స్కూల్, పొదలకూరు డీఎస్ఆర్ జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, వింజమూరు జెడ్పీ హైస్కూల్, కోవూరు బాలికల జెడ్పీ హైస్కూల్, ఆత్మకూరు మండలం కొరటపాడు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ చూపారు.



నెల్లూరు: పరీక్ష కేంద్రంలో పదో తరగతి విద్యార్థులు (ఫైల్)



పరీక్ష రాసి బయటకు వస్తున్న విద్యార్థులు (ఫైల్)

వీటిల్లో వందశాతం ఫలితాలు

జిల్లాలో 11 ప్రభుత్వ పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. వాటిలో ఉదయగిరి మండలంలోని గండిపాళెం ఏపీ రెసిడెన్షియల్ బాలుర స్కూల్, లింగసముద్రం మండలం పెదపవనిలోని ఏపీఎస్‌డబ్ల్యూఆర్ బాలికల స్కూల్, సైదాపురం మండలం కలిచేడులోని ఎంఎంఎల్‌డబ్ల్యూఓ ప్రభుత్వ హైస్కూల్, వలేటివారిపాళెం మండలం శాఖవరంలోని జెడ్పీ హైస్కూల్, లింగసముద్రం మండలం వీఆర్ కోటలోని జెడ్పీ హైస్కూల్, కలిగిరి మండలం కుమ్మరకొండూరులోని జెడ్పీ హైస్కూల్, దుత్తలూరు మండలం రాచవారిపల్లిలోని జెడ్పీ హైస్కూల్, మర్రిపాడు మండలంలోని చిలకపాడులోని జెడ్పీహైస్కూల్, అనుసముద్రంపేట చిరమనలోని జెడ్పీ హైస్కూల్, అనంతసాగరం మండలం వెంగంపల్లిలోని జెడ్పీ హైస్కూల్, తోటపల్లిగూడూ రు మండలం చిన్నచెరుకూరులోని జెడ్పీహైస్కూల్స్ ఉన్నాయి.

ఫలితాలిలా..

విద్యా సంవత్సరం	శాతం	స్థానం
2018 - 19	83.19	13
2019 - 20	ఆల్‌పాస్	
2020 - 21	ఆల్‌పాస్	
2021 - 22	66.56	8
2022 - 23	75.61	9

జిల్లాలో..

- ▶▶ పరీక్షకు హాజరైన విద్యార్థులు : 27,067 మంది
- ▶▶ ఉత్తీర్ణులైన వారు : 20,466 మంది
- ▶▶ బాలుర ఉత్తీర్ణత శాతం : 73.11
- ▶▶ బాలికలు : 78.14 శాతం
- ▶▶ ఫస్ట్ క్లాస్‌లో పాసైన వారు : 16,466 మంది
- ▶▶ సెకండ్ క్లాస్‌లో.. : 2,868 మంది
- ▶▶ థర్డ్ క్లాస్‌లో.. : 1,132 మంది

మేనేజ్‌మెంట్ల వారీగా..

మేనేజ్‌మెంట్	హాజరు	ఉత్తీర్ణత	ఫెయిల్	శాతం
ఎయిడెడ్	421	206	215	48.93
ఏపీ రెసిడెన్షియల్	259	240	19	92.66
ఏపీ సోషల్	630	539	91	85.56
ఏపీఎంఎస్	732	557	175	76.09
బీసీ వెల్ఫేర్	98	91	7	92.86
ప్రభుత్వ	963	528	435	54.83
కేజీబీవీ	417	305	112	73.14
మున్సిపల్	1856	1046	810	56.36
ప్రైవేట్	10747	9816	927	91.37
ట్రైబల్ వెల్ఫేర్	332	201	131	60.54
జిల్లా పరిషత్	10,805	6937	3868	64.20

8 నుంచి ప్రత్యేక తరగతులు



మాట్లాడుతున్న డీఈఓ గంగాభవాని

పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు వచ్చే నెల 2 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు డీఈఓ గంగాభవాని తెలిపారు. నెల్లూరులోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో శనివారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పరీక్ష ఫీజు ఈనెల 17వ తేదీలోపు చెల్లించాలన్నారు. ఫెయిలైన విద్యార్థులకు ఈనెల 8వ తేదీ నుంచి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామన్నారు. పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించామన్నారు. ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, విద్యార్థులను అభినందించారు.

గురుకులాల్లో..

నెల్లూరు(వేదాయపాళెం): పదో తరగతి పరీక్ష ఫలితాల్లో గురుకుల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని జిల్లా కో–ఆర్డినేటర్ టి.హేమలత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 8 పాఠశాలల నుంచి 630 మంది పరీక్షలు రాశారని 539 మంది ఉత్తీర్ణులైనట్లు చెప్పారు. కండలేరు, పెద్దపవని బాలికల గురుకుల పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలియజేశారు.

- గొలగమూడిలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల బీసీ గురుకుల పాఠశాల నుంచి 77 మంది పరీక్షలకు హాజరవగా 74 మంది ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపల్ కె.కొండలరావు ఒక ప్రకటనలో తెలిపారు.

న్యాయమూర్తులకు నివాస భవనాలు



భూమి పూజలో పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి రమేష్ తదితరులు

- వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

నెల్లూరు(లీగల్): జిల్లా న్యాయమూర్తుల నివాస భవన సముదాయ నిర్మాణానికి ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్‌మిశ్రా వర్చువల్ విధానంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. నెల్లూరులోని పొదలకూరురోడ్డు ప్రాంతంలో ప్రభుత్వం కేటాయించిన స్థలంలో భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. శనివారం ప్రశాంత్‌కుమార్ మిశ్రా వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసి మాట్లాడారు. త్వరితగతిన భవనాలు నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అలాగే పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో పరిష్కరించాలని తెలియజేశారు. కాగా పొదలకూరు ప్రాంతంలో జరిగిన పూజా కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తి రమేష్ దంపతులు విచ్చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రమేష్ మాట్లాడుతూ రెండేళ్ల క్రితం జిల్లా కోర్టులో నూతన భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశామని అవి ప్రారంభోత్సవానికి సిద్ధం కానున్నాయన్నారు. న్యాయమూర్తుల నివాస సముదాయాన్ని కూడా నాణ్యతా ప్రమాణాలతో త్వరగా నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లా కోర్టుల పనితీరు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుమారి యామిని వివరించారు. కార్యక్రమంలో జిల్లాలోని న్యాయమూర్తులు, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు వేనాటి చంద్రశేఖర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వరరెడ్డి, జాయింట్ సెక్రటరీ అన్వర్‌బాషా, బార్ మాజీ ప్రధాన కార్యదర్శి రోజారెడ్డి, కమిటీ సభ్యులు, ఆర్‌అండ్‌బీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా తెప్పోత్సవం

- ముగిసిన నృసింహుని బ్రహ్మోత్సవాలు



స్వామి తెప్పోత్సవం



విశేషాలంకరణలో స్వామి, అమ్మవార్లు

రాపూరు: పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. చివరిరోజైన శనివారం ఉదయం శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. ముందుగా స్వామి, అమ్మవార్లతోపాటు సుదర్శన చక్రతాళ్వార్ ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువుదీర్చారు. శ్రీవారి నందనవనంలోని పుష్కరిణి వద్ద మండపంలోకి వేంచేపు చేశారు. వివిధ కార్యక్రమాల అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పుష్కరిణిలో చక్రతాళ్వార్‌కు మూడు పర్యాయాలు పుణ్యస్నానం చేయించారు. ఇంకా అలంకార మండపంలో దేవదేవేరులను కొలువుదీర్చి వసంతోత్సవం నిర్వహించారు. రాత్రి స్వామి, అమ్మవార్ల తెప్పోత్సవం పుష్కరిణిలో జరిగింది. 10 గంటలకు కనులపండువగా అశ్వవాహన సేవ నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆలయ కమిటీ చైర్మన్ చెన్నుతిరుపాల్‌రెడ్డి, ఉత్సవాల ప్రత్యేకాధికారి శ్రీనివాసులురెడ్డి, ఈఓ జనార్దనరెడ్డి, వేదపండితులు రామానుజాచారి, సీతారామయ్యస్వామి, పెంచలయ్యస్వామి పాల్గొన్నారు.

- పెంచలకోన నుంచి ఆదివారం ఉదయం స్వామి, అమ్మవార్లు ఊరేగింపుగా బయలుదేరి గోనుపల్లె గిరిజనకాలనీకి చేరుకుంటారు. ప్రత్యేక పూజలు అందుకున్న తర్వాత, రాత్రి 8 గంటలకు దేవదేవేరులకు గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.
- పెంచలకోనకు బ్రహ్మోత్సవాల సందర్భంగా 30 ప్రత్యేక బస్సులు నడిపినట్లు రాపూరు ఆర్టీసీ డిపో మేనేజర్ అనిల్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ వివిధ మార్గాల్లో నడిచిన సర్వీసుల ద్వారా మొత్తం రూ.10.5 లక్షల రాబడి వచ్చినట్లు వెల్లడించారు.

అభివృద్ధి బాటలో డీసీసీబీ

- ఈ ఏడాది టర్నోవర్ రూ.1,898 కోట్లు
- బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి

నెల్లూరు(వీఆర్సీసెంటర్): జిల్లా కేంద్ర సహకార బ్యాంక్(డీసీసీబీ) ఈ ఏడాది మార్చి 31వ తేదీ నాటికి రూ.1,898 కోట్ల టర్నోవర్ కలిగి, రూ.16.45 కోట్ల నికర ఆదాయంతో అభివృద్ధి బాటలో పయనిస్తోందని ఆ బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి తెలిపారు. నగరంలోని గాంధీబొమ్మ సెంటర్ వద్ద ఉన్న ఆ బ్యాంక్ ప్రధాన పరిపాలన కార్యాలయంలో శనివారం బ్యాంక్ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గతేడాది రూ.1,524 కోట్ల టర్నోవర్ నుంచి ఈ ఏడాది రూ.1,898 కోట్ల టర్నోవర్‌కు బ్యాంక్ చేరుకోవడం ఆనందంగా ఉందన్నారు. రైతుల కోసం డీసీసీబీ అనేక పథకాలు ప్రవేశపెట్టి ట్రాక్టర్, వ్యక్తిగత, బంగారు, వ్యాపార రుణాలు ఇవ్వడంతోపాటు ఒక్కొక్క రైతుకు వారి పొలాలకు సంబంధించి రూ.20 లక్షల వరకు రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు రూ.650 కోట్లు రుణాల రూపంలో రైతులకు ఇచ్చినట్లు తెలిపారు. బ్యాంక్ అధికారులు, సిబ్బంది సహకారంతో ఈ ఏడాది 92 శాతం రుణాల రికవరీ చేశామన్నారు. రుణాలు సకాలంలో చెల్లించి తక్కువ వడ్డీతో రైతులు మరిన్ని రుణాలు పొందాలని సూచించారు. బ్యాంక్ అభివృద్ధి చెందడంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన ఆర్థిక సహకారమే ప్రధాన కారణమని తెలిపారు. నాబార్డ్, ఆప్కాబ్ సహకారాలతో బ్యాంక్‌ను మరింత అభివృద్ధి చేస్తామన్నారు.


మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి

నాయుడుపేట కుమ్మరగుంటలో తిరుపతికి సంబంధించి సబ్‌డివిజన్ కార్యాలయం నిర్మిస్తున్నామని, త్వరలో పూర్తి చేసి మంత్రి చేతులమీదుగా ప్రారంభిస్తామన్నారు. భారత రిజర్వ్ బ్యాంక్ అధికారులు ఇచ్చిన అనుమతితో జలదంకి, ఏఎస్ పేట, ముత్తుకూరు, కలువాయి, బిట్రగుంట ప్రాంతాల్లో నూతన బ్యాంక్ బ్రాంచ్ కార్యాలయాలు నిర్మించనున్నామని తెలిపారు. రైతులకు, ఖాతాదారుల సౌకర్యార్థం మరో రెండు మొబైల్ ఏటీఎం వాహనాలు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. బ్యాంక్ ఉద్యోగుల సర్వీస్ రెగ్యులేషన్ నిబంధనలను పాలకవర్గ సమావేశంలో ఆమోదించినట్లు తెలిపారు. సమావేశంలో బ్యాంక్ డైరెక్టర్లు ఎన్వీ రమణయ్య, డక్కిలి రమణయ్య, డీసీఓ సుధాభారతి, సీఈఓ శంకర్‌బాబు, నాబార్డ్ డీడీఎం రవిసింగ్, ఆప్కాబ్ జీఎం శ్రీనివాసులు, డీజీఎం ఝాన్సీరాణి, నూతనంగా నియమితులైన ప్రొఫెషనల్ డైరెక్టర్లు సత్యనారాయణరెడ్డి, రాజేష్, జీఎం సరిత, డీజీఎంలు ఉషారాణి, నాగేంద్రకుమారి, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు రూ.35 లక్షలు కుచ్చుటోపీ

- బ్యాంక్ ఉద్యోగి నిర్వాకం
- ఇంటి ముందు ఆందోళన చేసిన బాధితులు

బుచ్చిరెడ్డిపాళెం: బ్యాంక్‌కు వచ్చే ఖాతాదారులతో నమ్మకంగా ఉంటూ బ్యాంక్‌లో నగదు దాచుకుంటే వడ్డీ కొద్దిగానే వస్తుందని, తనకు అప్పుగా ఇస్తే వందకు రూ.5 చొప్పున వడ్డీ చెల్లిస్తానని ఓ బ్యాంక్ ఉద్యోగి దాదాపు రూ.35 లక్షలు కుచ్చుటోపీ పెట్టిన ఘటన శనివారం బుచ్చిరెడ్డిపాళెం అంబేడ్కర్‌నగర్‌లో వెలుగుచూసింది. బాధితుల కథనం మేరకు స్థానిక బ్యాంక్‌లో కందుకూరు శ్రీనివాసాచారి అప్రైజర్(బంగారు వస్తువులను పరీక్షించే ఉద్యోగి)గా పనిచేస్తున్నాడు. ఈ బ్యాంక్‌లో బుచ్చిరెడ్డిపాళెంతోపాటు సంగం, దగదర్తి మండలాలకు చెందిన కొంతమంది ఖాతాదారులు వచ్చి బంగారు ఆభరణాలు కుదువపెట్టి నగదు తీసుకెళ్తుంటారు. ఈ క్రమంలో అప్రైజర్ శ్రీనివాసాచారి ఖాతాదారులతో నమ్మకంగా ఉంటూ బ్యాంక్‌లో మీ నగదు దాచుకుంటే తక్కువ వడ్డీ వస్తుందని, తనకు అప్పుగా ఇస్తే వందకు రూ.5 చొప్పున వడ్డీ చెల్లిస్తానని చెప్పేవాడు. అంతేకాకుండా నెలనెలా వడ్డీ చెల్లించడంతోపాటు ఆరు నెలల్లో అప్పుగా తీసుకున్న మొత్తాన్ని కూడా తిరిగి ఇచ్చేస్తానని నమ్మబలికేవాడు. దీంతో మూడు మండలాలకు


బ్యాంక్ ఉద్యోగి ఇంటి వద్ద ఆందోళన చేస్తున్న బాధితులు

చెందిన దాదాపు 20 మంది బ్యాంక్ ఖాతాదారులు రూ.35 లక్షల మేరకు ఇతనికి అప్పుగా ఇచ్చారు. సంవత్సరాలు గడుస్తున్నా శ్రీనివాసాచారి తీసుకున్న అప్పుతోపాటు వడ్డీ కూడా చెల్లించకపోవడంతో గతంలో బ్యాంక్ మేనేజర్‌కు ఖాతాదారులు ఫిర్యాదు చేశారు. దీంతో అతడిని సైదాపురం శాఖకు బదిలీ చేశారు. కాగా శ్రీనివాసాచారికి అప్పు ఇచ్చిన వారు వారం రోజులుగా అతను ఉంటున్న ఇంటి వద్దకు వెళ్లి డబ్బులు అడిగారు. అయితే అతను తమపై దౌర్జన్యం చేయడంతోపాటు నగదు ఇవ్వనని బెదిరించాడని బాధితులు వాపోయారు. ఈ క్రమంలో దిక్కుతోచని బాధితులు శనివారం ఆయన ఇంటి ఎదుట ఆందోళనకు దిగారు. దీనిపై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

సీఎం వైఎస్ జగన్ పర్యటనకు ఏర్పాట్లు


ఏర్పాట్లపై ఇన్‌చార్జి కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేతో చర్చిస్తున్న రఘురాం

కావలి: ఈనెల 12వ తేదీ కావలిలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను సీఎం ప్రోగ్రామ్స్ కో–ఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, ఇన్‌చార్జి కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి శనివారం పరిశీలించారు. స్థానిక బీచ్ రోడ్డులోని జెడ్పీ హైస్కూల్ గ్రౌండ్, ఉదయగిరి రోడ్డులోని క్రీడల శాఖ ఖాళీ స్థలం తదితర వాటిని చూశారు. సీఎం హెలికాప్టర్‌లో కావలికి చేరుకుని బహిరంగ సభలో పాల్గొంటారని, అందుకు అవసరమైన ప్రదేశాలను పరిశీలిస్తున్నట్లు ఎమ్మెల్యే రామిరెడ్డి చెప్పారు. కార్యక్రమంలో కావలి ఆర్డీఓ వీకే శీనానాయక్, డీఎస్పీ ఎం.వెంకటరమణ, తహసీల్దార్ కె.మాధవరెడ్డి, మున్సిపాలిటీ ఇన్‌చార్జి కమిషనర్ యు.శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

సింహపురి వాసి యూకేలో కౌన్సిలర్

- కౌన్సిల్ ఎన్నికల్లో ఘన విజయం

నెల్లూరు రూరల్: నెల్లూరు నగరానికి చెందిన నాజర్ యూకేలోని బ్రాక్నెల్‌లో జరిగిన కౌన్సిల్ ఎన్నికల్లో కౌన్సిలర్‌గా ఘన విజయం సాధించారు. కొన్నేళ్ల క్రితం ఉద్యోగరీత్యా యూకేకి వెళ్లి స్థిరపడిన నాజర్ అక్కడి పౌరసత్వం పొంది ఎన్నికల్లో పోటీ చేసి ఘన విజయం సాధించినట్లు అతని మామ, వక్ఫ్‌బోర్డు మాజీ చైర్మన్ మున్వర్‌బాషా శనివారం తెలిపారు.


యూకేలో కౌన్సిల్ ఎన్నికల్లో ఎన్నికైన సభ్యులతో నాజర్

నేడు 'నీట్'

- జిల్లాలో 6 పరీక్ష కేంద్రాలు
- 4,500 మందికి పైగా హాజరుకానున్న విద్యార్థులు
- డ్రెస్ కోడ్‌పై ఆంక్షలు

నెల్లూరు(టౌన్): ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే నీట్ ఆదివారం జరగనుంది. ఈ పరీక్ష జిల్లాలోని గోమతి స్కూల్, అక్షర విద్యాలయం, వీఆర్‌ఐపీఎస్, గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల, కావలిలోని ఆర్‌ఎస్‌ఆర్ ఇంజినీరింగ్ కళాశాల, తడలోని పద్మావతి సీబీఎస్‌ఈ స్కూల్‌లో నిర్వహించనున్నారు. నీట్ మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5.20 గంటల వరకు జరగనుంది. ఎన్‌టీఏ ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో నిర్వహించనున్న ఈ పరీక్షకు జిల్లావ్యాప్తంగా 4,500 మందికి పైగా విద్యార్థులు హాజరుకానున్నారు. ఉదయం 11 గంటల నుంచే విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం 1.30 గంటల నుంచి పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులను అనుమతించరు. మెటల్ డిటెక్టర్లతో తనిఖీ చేసిన తరువాతే అనుమతిస్తారు. విద్యార్థులు కనీసం రెండు గంటల ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాల్సి ఉంటుంది.

విద్యార్థులు తెచ్చుకోవాల్సినవి

నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు అడ్మిట్‌కార్డును తప్పనిసరిగా తీసుకురావాలి. దరఖాస్తు సమయంలో అప్‌లోడ్ చేసిన పాస్‌ఫొటోను ఎగ్జామినేషన్ హాల్‌లో విద్యార్థులు హాజరు నమోదు చేసే సమయంలో అటెండెన్స్ షీట్‌పై అంటించాల్సి ఉంటుంది. అటాగే గుర్తింపు కార్డు తీసుకువెళ్లాలి.

ఇవి ధరించకూడదు

- ముక్కుపుడక, చెవిదిద్దులు, చేతులకు గాజులతోపాటు ఎలాంటి ఆభరణాలు ధరించకూడదు.
- చేతికి స్మార్ట్, సాధారణ వాచీలను ధరించకూడదు. సాధారణ దుస్తుల్లో రావాల్సి ఉంటుంది.
- తలకు టోపీ, కళ్లకు బ్లాక్ సన్‌గ్లాస్ ధరించకూడదు.
- బ్లూటూత్ వాచీలు, సెల్‌ఫోన్లు, పెన్నులు తదితర వస్తువులను వెంట తీసుకెళ్లరాదు.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్)	: 136
లేయర్ (లైవ్)	: 85
బ్రాయిలర్ చికెన్	: 234
బ్రాయిలర్ స్కిన్‌లెస్	: 260
లేయర్ చికెన్	: 145

పొదలకూరు నిమ్మధరలు (కిలో)



పెద్దవి	: రూ.72
సన్నవి	: రూ.45
పండ్లు	: రూ.25

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

EDUCATION

■6 నెలల్లో 10th, ఇంటర్, BA, B.Com, B.Sc, BCA, BBA, MCA, MSC, MCom, MA, Diploma, B.Tech. Contact: 80080 10144. [NA-5146]

■AP Open 10th, Inter, Degree, Distance, Lateral Entry Admissions in Progress. అడ్మిషన్లు జరుగుచున్నవి. వివరాలకు సంప్రదించండి. సెల్: 77309 64617. [NA-5560]

DIRECT FINAL YEAR

■Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry.9381287629 [T-4228]

HOME TUTION

■I to X ఇంటర్, EAMCET, JEE Mains IIT & NEET లకు మీ ఇంటి వద్ద / మా వద్ద సీనియర్లచే 100% ర్యాంకు గ్యారంటీ శిక్షణ. శ్రీ చరణ్ IIT & NEET అకాడమి. 99635 18004. [NA-22012]

■ఇంటర్, IIT, JEE (మ్యాథ్స్), 10th. అన్ని సబ్జెక్ట్స్ హోం ట్యూషన్ చెప్పబడును. నాకు లెక్చరర్‌గా 15 సం॥ల అనుభవం కలదు. సెల్: 70131 49852, 99634 81102. [NA-5538]

REAL ESTATE

■NUDA అప్రూవ్డ్ లేఅవుట్స్ కలవు. మనం పెట్టే పెట్టుబడికి మంచి లాభం రావాలి. ఆ లాభం ఒక ప్లాట్ మీద వస్తుంది. వివరాలకు సంప్రదించండి. సెల్: 90105 27346. [N-1189457]

■నరుకూరు పరిసర ప్రాంతాలలో ఇండ్లు, ప్లాట్లు, ఇంటి స్థలాలు, పొలాలు కొన, అమ్మదలచిన సంప్ర: శ్రీ రేణుకా పుట్టాలమ్మ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ, అన్నం రామచంద్రయ్య. 94406 13669. [NA-10530]

■కాకుపల్లిలో అం॥ 75వేలు, 6వ మైలు అం॥ 80 వేలు. యనమలపాళెం, అల్లీపురం రోడ్ అం॥ 1లక్ష 25వేలు. ఇల్లు 75 లక్షలు. పద్మావతి గ్రీన్ సిటీలో విల్లా 1 కోటి 15 లక్షలు. 90147 85919. [NA-10541]

■నెల్లూరు ఉస్మాన్‌సాహెబ్‌పేట కోదండరామపురం మహాలక్ష్మీగుడివీధిలో 20అం॥ల ఖాళీస్థలం అమ్మబడును. హరనాథపురంలో ఇండ్ల ప్లాట్లు కొన, అమ్మదలచిన91774 79509, 91777 08555. [NA-22039]

■నెల్లూరులోని అన్ని లే అవుట్స్, వదారుపల్లి, కొండాయపాళెం, కనుపర్తిపాడు, వేదాయపాళెం, బి.వి. నెల్లూరు, చెముడుగుంట, కాకుటూరు, వెంకటాచలం, పొదలకూరు&ముత్తుకూరు రోడ్డు ఏరియాలలో ప్లాట్లు అమ్మదలచిన / కొనదలచిన సంప్రదించండి. 97048 87789, 94409 34689. [NA-22055]

FLAT FOR SALE

■సెంట్రల్ రెసిడెన్సీ నందు Flat No:410 ఫ్లాట్ అమ్మబడును. సోమశేఖరపురం, నెల్లూరు. వివరాలకు సంప్రదించండి. 98803 56889. [NA-22021]

■మారుతి లేఅవుట్, నార్తురాజుపాళెం నందు నూతనంగా నిర్మించిన శ్రీ నిలయం అపార్ట్‌మెంట్ నందు గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్న ఫ్లాట్స్ కలవు. సెల్: 94405 76773. [N-1227243]

■నెల్లూరు, కొండాయపాళెం గేట్, రవీంద్రనగర్ 4వ వీధిలో చాముండేశ్వరి ప్యారడైజ్ ఫ్లాట్ నెం.503 లో 3 బెడ్‌రూమ్ (1560Sqft) ఫుల్ ఫర్నిష్డ్ అమ్మకం. సెల్: 91821 56962. [NA-2468]

■మినీ బైపాస్ అత్మకూరు బస్టాండు సమీపంలో వెంకట్రామాపురంలో గల అపార్ట్‌మెంట్‌లో 6వ ఫ్లోర్‌లో ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. ఒక చ॥అ॥ 2,599 రూ. సెల్: 77804 73748. [NA-22003]

■నెల్లూరు, వేదాయపాళెం, తిక్కవరపు లేఅవుట్ Near LLF స్కూల్ Sai Sloka నూతన అపార్ట్‌మెంట్ నందు 3 బెడ్‌రూమ్ (1500 Sqft) కలిగిన ప్రీమియం ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. సంప్ర: 99050 50557. [NA-21935]

■నెల్లూరు RTO ఆఫీస్ రోడ్డులోని Hinduja Residency నందు ఆధునిక హంగులతో అనుకూలమైన ధరలలో East/West Facing 1050/1070 Sft అడుగుల నిర్మాణం కలిగి తక్షణమే గృహ ప్రవేశమునకు సిద్ధంగా ఉన్న 2BHK ఫ్లాట్స్ అమ్మబడును. 6301430789,9986008989. [NA-21968]

FOR SALE

■Newly Constructed 2BHK Flats For Sale in Iskon city Nellore, Ready to move Owner 8142961601 [WB-3413]

HOUSE FOR SALE

■సుబేదారుపేట బోసు బొమ్మ సెంటర్‌లో ABM కాంపౌండ్ నందు 40 అం॥ల స్థలం రేటుకే ఇల్లు అందుబాటు రేటుతో అమ్మబడును. వివరాలకు సంప్ర: 93464 68298. [NA-22038]

■నెల్లూరు లక్ష్మీపురం వీవర్స్ కాలనీ నందు 13 1/2 అం॥ స్థలంలో ఉన్న తూర్పు వాకిలి ఇల్లు అమ్మబడును. వివరాలకు సంప్రదించండి. సెల్: 99088 79397. [NA-22048]

■నెల్లూరు, పొదలకూరు రోడ్డు నేతాజీనగర్ 8వ క్రాస్‌రోడ్‌లో 62 అంకణాల స్థలంలో 45 వేలు బాడుగ వచ్చు 6 ఇండ్లు, స్థలముతో సహా అమ్మకమునకు కలవు. సంప్ర: 9885112416 [G-7008]

■నెల్లూరు హరనాథపురం అగ్రికల్చర్ యూనివర్సిటీ దగ్గర 44 అం॥ కట్టుబడి కలిగి గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న 27 Duplex Houses అతి తక్కువ రేటుకు అమ్మబడును. సంప్ర: 70369 59040. [N-785439]

LAND FOR SALE

■నెల్లూరు, తోటపల్లి గూడూరు, మహాలక్ష్మీపురం సెంటర్ (కోడూరు-1)కు అతి దగ్గరలో 10 1/2 ఎకరాల కాలువ పారుదల గల మాగాని పొలం అమ్మబడును. సెల్: 98497 33337. [NA-5536]

■నెల్లూరుకు 20 కి.మీ. దూరంలో అన్ని పంటలకు అనుకూలమైన ఒరిజినల్ పట్టా 7 ఎకరాలు మెట్ట భూమి అమ్మబడును. వివరాలకు సంప్రదించండి : 94904 26336. [N-1189460]

■మాగాణి పొలము 2 పంటలు పండేది 12 ఎకరాలు అమ్మబడును. కాకాయపాళెం గ్రామము, చేజర్ల మండలము, నెల్లూరు జిల్లా. సెల్: 94907 69805, 96401 42908. [N-1231350]

■ముత్తుకూరు రోడ్డు కాకుపల్లి సెంటర్ దగ్గరలో 25 సెంట్లు భూమి ఒక ప్లాటు ధరకే అమ్మబడును. గెస్ట్‌హౌస్ కట్టించి ఇవ్వబడును. వివరాలకు సంప్రదించండి: 70362 31356. [NA-22037]

PLOT FOR SALE

■సమ్మర్ ఆఫర్ : లోనుతో ప్లాటు. తర్వాత ఇంటికి లోను. కేవలం 50వేలు అడ్వాన్స్‌తో నెల్లూరులో ప్లాటు బుక్ చేసుకోండి. ఆఫర్‌లో 5 గ్రామ్స్ ఫ్రీ గోల్డ్ కాయిన్. సెల్: 79954 34866. [NA-22035]

■NUDA ప్లాట్స్ ముత్తుకూరు, మైపాడు, వెంకటాచలం, జొన్నవాడ, గొలగమూడి, బుచ్చి రోడ్డు రూట్‌లలో ప్లాట్స్ కలవు. లోన్ సౌకర్యం. Hyd లో HMDA అప్రూవ్డ్ ప్లాట్స్ కలవు. 88856 83888. [NA-22050]

■నెల్లూరు క్లబ్ (పొదలకూరు రోడ్డు) వెనుకవైపు ప్రశాంతి లేఅవుట్‌లో 66 అం॥ల ప్లాట్లు-3 మొత్తంగా/ విడివిడిగా కానీ అమ్మబడును. వివరాలకు సంప్రదించండి : 99638 66099. [NA-22057]

■నెల్లూరు నుండి కేవలం 11 కి.మీ. దూరంలో TP గూడూరులో NUDA అప్రూవల్ లేఅవుట్‌లో అతి తక్కువ ధరకే 30 అం॥ల ప్లాట్లు అమ్మబడును. Best ఇన్వెస్ట్‌మెంట్‌కు అనుకూలం.9963866099. [NA-22060]

■NUDA అప్రూవ్డ్ ప్లాట్స్ 4 లక్షల నుండి 7 లక్షల వరకు తక్కువ ధరకు లభించును. వివరాలకు సంప్రదించండి. 99630 01803. [N-1189462]

■నెల్లూరు జిల్లా, ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీమన్నారాయణ కళాశాల ప్రక్కన 240 అంకణముల ఖాళీ స్థలం అమ్మబడును. వివరాలకు సంప్రదించండి: 81860 69429. [N-785319]

■బుచ్చిరెడ్డిపాళెం ధరణి అవెన్యూ New Layoutలో 30 Feets రోడ్స్, డ్రైనేజ్, కరెంట్‌తో 5,00,000 కే ప్లాట్స్ అమ్మబడును. వివరాలకు సంప్ర: 63006 92596, 80081 64175. [NA-10529]

■ధనలక్ష్మీపురం, బాలాజీ సమీపంలో 15 అంకణాలు, కాకుపల్లి ఫామ్ కోస్టు Plot No-77, సింధు తపోవనంలో 2,3,4, గుండ్లపాళెం రోడ్డులో 9,21 ఇఖాక స్కూల్ ఎదురు, Plot No-210 ప్లాట్లు అమ్మబడును. సెల్: 98664 10052. [N-1227242]

■కొత్తకాలువసెంటర్(రాధాకౌంటీ)నందు తూర్పు పడమర ప్లాట్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, లైటింగ్, మంచినీటి పైపులైను, 40, 60 అడుగుల రోడ్లు, NUDA, RERAఅప్రూవ్‌తోకట్టుబడికిసిద్ధంగా ఉన్న ప్లాట్లు కలవు. 98498 78875, 95020 06881. [NA-10546]

RE WANTED

■స్పాట్ క్యాష్‌తో కనుపర్తిపాడు, వదారుపల్లి, కొండాయపాళెం, కల్లూరుపల్లి, బుజబుజనెల్లూరు పరిసర ప్రాంతాలలోని అన్ని లేఅవుట్ల నందు ప్లాట్లు కొనబడును. సెల్: 98494 89529. [NA-5565]

TO-LET

■2BHK Flats Available for Rental Luxury Flats near Dhanalakshmipuram, 2 BHK, Opp. KGK Function Hall, Viskasai College. Contact: Mohan Rao: 97033 00582. [NA-5564]

■మైపాడు గేటు దగ్గర లక్ష్మీనగర్‌లో 4 బెడ్ రూమ్‌లు కలిగిన డూప్లెక్స్ ఇల్లు అద్దెకు కలదు. వివరాలకు సంప్రదించండి. సెల్: 99892 44435. [N-785440]

■నెల్లూరు ట్రంకీమిట్ట 3వ వీధి Daar Assalam అపార్ట్‌మెంట్‌లో 2 BHK, 2 Toilets, కిచెన్, డైనింగ్ విశాలమైనహాలు,మార్బుల్ ఫ్లోరింగ్, గ్రౌండ్‌ఫ్లోర్, మంచి వాస్తు గల ఇల్లు అద్దెకు: 97041 04292. [NA-22058]

■నెల్లూరు నవాబుపేట లింగ బలిజ వీధి మెయిన్ రోడ్ ఈస్ట్ ఫేసింగ్‌లో ప్రైవేటు పార్కింగ్ వసతితో నూతనంగా నిర్మించిన 12x24 సైజు షాపు బాడుగకు ఇవ్వబడును. సెల్: 80880 34749. [NA-59]

■ఇస్కాన్ సిటీ నెల్లూరు SERENE WOODS అపార్ట్‌మెంట్ నందు 5వ ఫ్లోర్‌లో 1600 Sqft, 3 బెడ్‌రూమ్ ఫ్లాట్ బాడుగకు ఇవ్వబడును. వివరాలకు సంప్రదించండి. సెల్: 92478 40427. [NA-5144]

■ఒంగోలు గాంధీ రోడ్డు దగ్గర 4 అంతస్తుల బిల్డింగ్ అద్దెకు/లీజుకు విడివిడిగా లేక మొత్తంగా అద్దెకు ఇవ్వబడును. కార్ పార్కింగ్ లిఫ్ట్ సౌకర్యం కలదు. సెల్: 98482 71911. [C-784722]

■డా॥ ఎస్.శ్రీనివాసులు రెడ్డి, ఇందిరా మనార్ అపార్ట్‌మెంట్, 3వ ఫ్లోర్, 3BHK ఫ్లాట్ (2400 Sqft) ట్రంకీమిట్ట, ఇండేన్ గ్యాస్ లేన్, OPP: కస్తూరి దేవి విద్యా లయం, నెల్లూరు. డాక్టర్స్ మరియు ఎంప్లాయిస్‌కు మాత్రమే అద్దెకు ఇవ్వబడును. సెల్: 90304 21848, 93910 24035 [L-799369]

SERVICES

■Franchise Opportunity: Beats fitness & Aerobics Studio (GYM). Nellore Branch running since 5 years. Further details Contact : 95534 55553, 93933 08999. [NA-22014]

CHANGE OF NAME

I, VIKRAM JAIN PRAKASH (Old Name) Resident of D.No. 10/460,Santhapeta, Anjaneya swamy street, SPSR Nellore - 524001 District, AP. Hereby declare that I have changed my name as PRAKASH VIKRAM KUMAR (New Name) S/O PRAKASH CHAND SAREMALJI

■బుజ్జీస్ బ్యూటీపార్లర్ Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. సంప్రదించండి.: 2347011. [NA-5143]

■హోటల్ వి.ఆర్.గ్రాండ్ ఇన్: మా వద్ద వెజ్& నాన్ వెజ్, ఇండియన్, చైనీస్, తందూరి, బిరియాని, పుల్కాలు, బటర్‌నాన్, మీల్స్, ఆన్‌లైన్ కలదు. నెల్లూరు. 87123 32959, 0861 2332959. [N-1226146]

BUSINESS OFFER

■అద్భుత వ్యాపార అవకాశం! గ్యాస్ ప్రమాదాలను అరికట్టే సేఫ్టీ డివైస్ ప్రమోట్ చేస్తూ రో॥ 5000/- వరకు సంపాదించే అవకాశం, ఏరియా వైజ్ ఫ్రాంచైజీలకై సంప్ర: 9100532959 [H-797452]

■ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్ పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు 100% తిరిగి కొనుగోలు ఒప్పందం, ఫోన్: 9810515624, 8800496710 [DA-36266]

GOLD FINANCE

■వివిధ తాకట్టు సంస్థలు, బ్యాంకులు నుండి బంగారు నగలు విడిపించి అమ్మి రొక్కం ఇప్పించబడును. బంగారు నగలు హోల్‌సేల్ రేట్లతో సరఫరా చేయబడును. ఫోన్: 77290 47122 [V-5917]

RHEUMATOLOGY

■డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలజిస్ట్–కీళ్లవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజీ సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి,9391344644, 9704582045. [T-1325]

TOURS & TRAVELS

■ఊటీకొడైకెనాల్-3రో॥,A/Cబస్సు,తేది:6.5.23, రామేశ్వరం,కేరళ-5రో॥ A/Cబస్సు. తేది:4.6.23. కర్ణాటక,గోవా,ఊటి-14 రోజులు. తేది: 10.6.23. విష్ణుప్రియ టూర్స్, నెల్లూరు. 9703434034. [NA-5545]

■కర్ణాటక యాత్ర: 20.5.23 తేది 8 రోజులు. టికెట్ 12499. కేరళ, తమిళనాడు యాత్ర 2.6.23 తేది. 6 రోజులు. టికెట్ 9499 (ac బస్సు, రూం, భోజనం). కె.వాసు, నెల్లూరు. 94913 40504. [NA-21937]

WANTED

■Wanted Mathematics and Science Teachers fro VI to X Classes. Contact SRK School. Ph: 77990 12456. [N-785438]

■Wanted Teachers to Teach 1st to 7th Class English, EVS and Hindi. Further Details Contact: 63049 52583. [NA-22000]

■Wanted Full time Teachers to Teach VI - X th Classes All sujbects. Sal: 20000 to 30000. Contact : 94402 66743. [NA-2464]

■Wanted Female Receptionist & Male Fitness Trainer. Further Details Contact : 90300 21983, 90301 11935. [NA-22056]

■Wanted Female Telecallers for Banking Process. Nellore. Fixed Salary. Only married womens. Further details Contact: 79979 21150. [N-1189459]

■Wanted Staff for to Teach Electrical Subject in our ITI College in Nellore town and Naidupeta. Qlf: B.Tech or Polytechnic. Contact: 91601 00001. [N-785316]

■Wanted Female Teachers to Teach 1st - 6th Classes for All subjects. English Fluency is must. Sal: 8k-15k. Work at Podalakur Road, Nellore. 91105 02560. [NA-2470]

■Wanted Teachers KG Classes 1-8 Hin, Eng, Sc, Phy, Bio Computers & PET. English Fluency. Slry negotiable. Sadhana School, Nlr. 81430 00001, 95334 70199. [NA-10545]

■WantedASO's&TelecallingExecutives. (M/F). Retd Employees. Qlf: 10th/ Inter/ Degree. Salary + Allowence : 19k + T.Bonus = 40k. Cont: 95813 42694, 93924 48967. [NA-5534]

■A to Z Power Service : All Private Jobs available. Qualification : 10th to Degree, B.Tech, M.B.A. Further Details Contact : 74163 01858. [NA-5561]

■Wanted Preprimary, Primary, High School Teachers, Building Incharges, Floor incharges to work in a school at Vedayapalem,Nellore town.9963826419. [NA-5550]

■Wanted Business Development Executives for real estate based company. Sal : 15k - 25k. Qlf: Any Degree. Nellore & Tirupati. 78423 35693. [NA-5147]

■Only Ladies Wanted Vacancies (MNC) Company only office work for 20 Numbers. Interview date: 05.05.2023 to 07.05.2023. 80081 17679, 89780 33150. [NA-3873]

■We Need Cooking And House Keeping Female 30 To 35 Years 24/7 At Bangalore. Call : 9731274722 [H-797466]

■Wanted Teachers For Primary High School in all Subjects St. Ann's High School, Kothuru, Ambhapuram. Contact : 7989189672, 9704819720 [HA-1262]

■Schools: Principal, Vice Principal, Primary, Pre Primary Incharges, Teachers For All Subjects. Junior College : Principal / Vice Principal, MPC. Bi.PC Part/Full Time & Male /Female Wardens. Interview: Nalanda E.M. School, Gayathri Nagar, Kavali, On:06-05-2023 Saturday, Time: 9.00AM-12.30 PM. Interview : Nellore, Balaji Nagar, Nalanda E.M. School, 07-05-2023, Time: 9AM - 12.30PM. With Original Certificates, Salary : Negotiable & Free Boarding & Lodging. 74161 62099, 96181 52478. [N-1231394]

■ఐ వరల్డ్ సెల్‌ఫోన్ షాపు సేల్స్‌గర్ల్స్. 9000 + 6000. పార్ట్‌టైం: 5000 +3000, రిపేర్ బాయ్స్: 9000+10000, సిమ్‌కార్డ్ సేల్స్: 4500 + 9000. వాట్సాప్: 93466 77777, సెల్: 93909 99991. [N-1189461]

■3DR Career Guidence నందు జాబ్ చేయుటకు అనుభవజ్ఞులు అయిన లేడీ టెలికాలర్స్ కావలెను. Q : డిగ్రీ. మంచి జీతం + ఇన్సెంటివ్స్ కలదు. 77890 10987, పొగతోట, నెల్లూరు. [N-1189308]

■కనకదుర్గవెహికల్ ఫైనాన్స్ నందు పని చేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. నెల్లూరు టౌన్ లోకల్ ఉండేవారికి మరియు బుచ్చి లోకల్ వారికి ప్రాధాన్యత. 98854 44618, 91000 77120. [NA-22051]

■TP గూడూరులోని NUDA లేఅవుట్ నందు ప్లాట్లను మార్కెటింగ్ చేయుటకు టీమ్ లీడర్స్, ఏజెంట్స్ కావలెను. మంచి కమీషన్ + ఇన్సెంటివ్స్. సెల్: 99638 33033. [NA-22059]

■బిల్డర్స్ కావలెను. TP గూడూరులో NUDA లేఅవుట్‌లోని ప్లాట్లను డెవలప్‌మెంట్ చేయుటకు బిల్డర్స్ కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 99638 33033. [NA-22061]

■మా కంపెనీ LED బల్బులు మీ ఇంటి వద్దనే ఉండి ఫిట్‌చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000-20,000 వరకు సంపాదించండి. వివరాలకై సంప్ర॥ 9063132743 [G-786217]

■ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం : 15000 + ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786220]

■విలేకరులు కావలెను: ఉదయవాణి టివి, విజ్ఞాన్ పత్రికలో పని చేయుటకు విలేకరులు కావలెను. ఆసక్తి గల వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబరు : 83176 44367. [N-1231411]

■సాయికీర్తి ఆటో ఫైనాన్స్ నందు పని చేయుటకు అనుభవం కలిగిన కంప్యూటర్ ఆపరేటర్‌కావలెను.వివరాలకు సంప్రదించండి: సెల్: 98486 97529, 75691 34557. [N-785441]

■మార్కెటింగ్‌లో ఉద్యోగ అవకాశాలు, ఖాళీలు: 30,M/F,జీ:11వేలు,ఇన్సెంటివ్స్:4000 - 70,000. 2 వీలర్, డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చితం. పొగతోట, నెల్లూరు. 79012 52386, 77020 19429. [N-785317]

■లోటస్ హాస్పిటల్‌లో పని చేయుటకు అనుభవం గల నర్సింగ్ స్టాఫ్, GNM, B.Sc నర్సింగ్, OT. ఆపరేషన్‌థియేటర్ స్టాఫ్, with PCI ఫార్మసీ స్టాఫ్, సర్టిఫికేట్, రిసెప్షనిస్ట్ కావలెను. 91212 82909. [N-785318]

■SMC సర్వీసెస్ నెల్లూరు, కోవూరు బ్రాంచ్‌లో పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్లు, నెల్లూరు మొబైల్ షోరూంలో సేల్స్‌గర్ల్స్ కావలెను. 80087 27485, 79892 28191. [NA-5563]

■నెల్లూరు పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, లేడీ గార్డ్స్, ASO కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 80083 59490, 87904 09528. [NA-5562]

■బట్టల షాపులో పని చేయుటకు సేల్స్ బాయ్స్ కావలెను. Qlf: 10th పాస్/ఫెయిల్, అడ్రస్: శ్రీ లక్ష్మీటెక్స్‌టైల్స్,ముత్తురాజువారి వీధి, నెల్లూరు. సెల్: 92464 26425, 0861–2311012. [NA-22049]

■మా హోటల్‌లో హౌస్ కీపింగ్‌కు అనుభవం గల యువకులు కావలెను. హోటల్ మైత్రి, వి.ఆర్.సి. అండర్ బ్రిడ్జ్ దగ్గర, పెట్రోల్ బంక్ ప్రక్కన, నెల్లూరు. సంప్ర:98666 21044. [NA-56]

■రెడిమేడ్స్‌షాపునందు పని చేయుటకు అనుభవం ఉన్న అకౌంటెంట్స్, క్యాషియర్స్, బిల్లింగ్ సెక్షన్‌కు లేడీస్, సూపర్‌వైజర్స్, హెల్పర్స్, వాచ్‌మెన్ కావలెను. 93986 44232, 94922 21910 [NA-22052]

■కిడ్స్ రెడిమేడ్స్ మరియు శారీ సెక్షన్ నందు పని చేయుటకు అనుభవం ఉన్న సేల్స్‌గర్ల్స్, సేల్స్‌మెన్స్, హెల్పర్స్ కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 97040 23331. [NA-22053]

■సేల్స్ గర్ల్స్, బిల్లింగ్ సెక్షన్‌కు హెల్పర్స్ లేడీస్ రెడిమేడ్స్ షాపు నందుకు కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 95788 91510. [NA-22054]

■అమ్మ ఫర్నిచర్ మాల్, మినీ బైపాస్ రోడ్, నెల్లూరు నందు పని చేయుటకు అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్స్ (male) కావలెను. జీతం: 15000. సంప్ర: 97039 01444, 98494 95615. [NA-61]

■నెల్లూరు, B.V. నగర్‌లోని హోల్‌సేల్ స్పేర్‌పార్ట్స్ షాపు నందు హెల్పర్స్‌గా పని చేయుటకు లేడీస్ & జంట్స్ కావలెను. ఆసక్తి గల వారు సంప్రదించండి. సెల్: 99851 57449. [NA-2455]

■టెలికాలర్స్ (F), లేడీ బ్యాక్‌గ్రౌండ్ వాయిస్ (F), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, Photoshop Designers. Sal: 15K + Incentives. పొగతోట, నెల్లూరు. సెల్: 91602 00300. [NA-2836]

■ప్రముఖ కంపెనీ నందు పని చేయుటకు టెక్నీషియన్స్,జూనియర్ అసిస్టెంట్స్ కావలెను. అర్హత : 10, ఇంటర్, ఐటిఐ. వివరాలకు సంప్రదించండి. సెల్:8639752176, 8639752177. [NA-22023]

■భవాని ఫిల్లింగ్ స్టేషన్, పెట్రోల్ బంక్, వనంతోపు సెంటర్ నందు పని చేయుటకు యువతీ / యువకులు కావలెను. వివరాలకు సంప్ర: 94409 61224, 92955 50555. [NA-5148]

■అమృత మోటార్స్ (ఫోర్స్ మోటార్స్) షోరూం నందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మెకానిక్స్, హెల్పర్స్ కావలెను. అయ్యప్ప గుడి దగ్గర, నెల్లూరు. సెల్: 95812 99916. [NA-5544]

■ప్రముఖ డాక్టర్ ఇంటిలో వంట పని చేయుటకు వంటమనిషి కావలెను. అనుభవము, నైపుణ్యాన్ని బట్టి జీతం ఇవ్వబడును. ఆసక్తి కల వారు సంప్రదించండి. 88856 70001, 89194 68884. [NA-11432]

■ఫెయిత్ డా॥ రమణి BPT, MIAP, 10th చదివిన అమ్మాయిలు, ఫిజియో అసిస్టెంట్లుగా, ఆయా కావలెను. మధురా స్వీట్స్ ఎదురు వీధి, బృందావనం 2వ వీధి, నెల్లూరు. 92464 65433. [NA-22025]

■సేల్స్ గర్ల్స్, బిల్లింగ్ సెక్షన్‌కు హెల్పర్స్ లేడీస్ రెడిమేడ్స్ షాపు నందు పని చేసేందుకు కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 95788 91510. [NA-21931]

■సేల్స్ గర్ల్స్, సేల్స్‌మెన్స్, బిల్లింగ్ సెక్షన్ లేడీస్, హెల్పర్స్ రెడిమేడ్ షాప్ నందు కావలెను.డే అండ్ నైట్ వాచ్‌మెన్స్ కావలెను. సంప్ర: 94454 54786, 93986 44232. [NA-21933]

■కిడ్స్ రెడిమేడ్స్ మరియు శారీ సెక్షన్ నందు పని చేయుటకు అనుభవం ఉన్న సేల్స్‌గర్ల్స్, సేల్స్‌మెన్స్, హెల్పర్స్ కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 97040 23331. [NA-21934]

■ప్రభుత్వ పాఠశాల, ఇంటర్ కాలేజ్, గురుకుల పాఠశాలల్లో Outsourcing పద్ధతిన పనిచేయుటకు ఫ్యాకల్టీ కావలెను.జీతం: 20వేలు, ✆ 9000775715. [T-4261]

■ప్రముఖ, ప్రసిద్ధిగాంచిన కంపెనీలో Team Leadersగా నెల్లూరులో పనిచేయుటకు Male/Femal కావలెను. Qul: Degree / MBA, ✆ 9440351657. [T-1201272]

■డోర్ టు డోర్ తిరిగి మా ప్రొడక్ట్ గురించి వివరిస్తూ ఆర్డర్స్ బుక్ చేయుటకు స్త్రీ/పు అభ్యర్థులు కావలెను. మంచి జీతం + కమీషన్ + అలవెన్సులు ఇవ్వబడును. Ph: 63040 70979 [B-1165891]

■మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1190683]

■శ్రీమంతుల ఇళ్లలో పనిచేయుటకు వర్కర్స్ కావలెను. చదువు అవసరం లేదు, జీతం: 13000–18,000/- వరకు భోజనం, రూమ్ ఫ్రీ. సంప్ర: 7330666489, 7337387879 [G-785945]

■విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, డోస్ట్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90800 44646. [B-1165937]

■హైదరాబాద్, హోటల్లో క్లీనింగ్/సర్వీస్/కిచెన్‌లో చేయుటకు బాధరబందీలేని 25-40 సం.లోపు ఆడ & మగ వారు కావలెను. జీ: 12 వేలు+భోజనం+వసతి. సంప్ర: 7702348888 [HA-13750]

■పనివారు కావలెను. హైదరాబాద్, బెంగుళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-797521]

■త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం, జీ: 18K ఏజెంట్ కమీషన్ 3K. Ph: 9848571888 [H-793424]

■నెల్లూరు నగరంలో ఇంట్లోనే ఉండి ఇంటిపని చేయుటకు "ఆడ మనిషి" కావలెను. వసతి కలదు. భార్యాభర్తలు అయినచో భర్త బయట తన డ్యూటీ చేసుకొనవచ్చును. ఫోన్:7075332799, 8613591875. [H-781589]

■VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP, Dr., Q: 5th - డిగ్రీ, 10-30 వేల జీతం, భో+రూం ఫ్రీ, Hyd. Ph: 7995365999 [HA-143]

■నెల్లూరు జిల్లా చుట్టుప్రక్కలా మండలాలలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. Qlf: డిగ్రీ. వెటర్నరీ & ఫెర్టిలైజర్స్ యందు అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. 63004 11215, 86867 58515. [NA-5553]

■గౌతమి ఎలక్ట్రానిక్స్‌లో LED, TVలు, హోమ్ థియేటర్స్, Stabilizers ను సేల్స్ చేయుటకు వాకుచాతుర్యం కలిగిన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ వెంటనే కావలెను. జీతం 15000 to 20000 + TA + DA. 63002 33491, 81426 84284 [NA-22006]

■Nellore Chartered Accountants Association (ICAI Bhawan) Venkatachalam, Nellore నందు పని చేయుటకు Admin Officer కావలెను. Qualification : B.Com or MBA. Contact : 95503 70567, 94402 76919. [NA-22030]

■లక్ష్మీ ట్రేడర్స్, అడ్డక్షం వారివీధి, నెల్లూరు నందు బేకరీ సామాను సేల్స్ మరియు డెలివరీ చేయుటకు సేల్స్ నందు అనుభవం గల వ్యక్తి కావలెను. ఆటో డ్రైవింగ్ వచ్చి ఉండవలెను. జీతం: 16000/-. సంప్ర: 94402 75640. [NA-62]

■శక్తి–డ్రైక్లీనర్స్ & ల్యాండ్రి సర్వీసెస్ – రైతుబజార్ కాంప్లెక్స్, ఫత్తేఖాన్‌పేట, నెల్లూరు. శారీస్ -డైవాష్, రోల్ పాలిష్, కర్టెన్లు, బ్లేజర్స్, కోట్స్, షేర్వాణి డ్రస్సులు, వాషింగ్ క్లాత్స్, ఐరన్. (పికప్, డెలివరీ) కొరకు సంప్ర: 99082 66532. [NA-5566]

■నైల్ లిమిటెడ్ లెడ్ రీసైక్లింగ్ ప్లాంట్, గాజుల మండ్యం నందు పనిచేయుటకు Shift Super visor, Maintenance Engineer కావలెను. Q:B.Sc/B.Tech/Diploma in Mechanical, 9177689818, karthik@nilelimited.com [T-1201270]

■ప్రముఖ ఎయిర్ కంప్రెస్సర్స్ కంపెనీ నందు పని చేయుటకు "సేల్స్ ఇంజనీర్స్ "సర్వీస్ ఇంజనీర్స్ కావలెను. వెంటనే సంప్ర॥ ✆ 98481 13083, 77805 26322 Mail: coastguru@gmail.com [B-160]

■కావలెను : మోహన్‌రెడ్డి జ్యూయలర్స్‌లో వెండి కౌంటర్‌లో పని చేయుటకు మహిళలు మాత్రమే కావలెను. వెండి సేల్స్, కంప్యూటర్ బిల్లింగ్, అకౌంట్స్‌లో కనీసం 3 సం॥ల అనుభవం కలిగిన మహిళలు కావలెను. లోకల్ అభ్యర్థులకు ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్రదించవలసిన చిరునామా: మోహన్‌రెడ్డి జ్యూయలర్స్, కాకర్లవారి వీధి, చిన్నబజార్, నెల్లూరు. వివరాలకు సంప్రదించండి : 98661 91325. [NA-3874]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకోనబడును.
ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.